# <u>భారత్ లో పాలెస్టీన్ అధ్యక్షుని అధికార పర్యటన (మే 14-17, 2017)</u>

మే 13, 2017

1. భారత రాష్ట్రపతి శ్రీ ప్రణబ్ ముఖర్జి ఆహ్వానం మేరకు, పాలెస్టీన్ రాజ్య అధ్యక్షుడు, HE Mr. మహ్మద్ అబ్బాస్ 14 నుండి 17 మే 2017 లలో భారత్ కు అధికార పర్యటన పై రానున్నారు.

2. భారత్ కు ఇది అధ్యక్షుడు అబ్బాస్ యొక్క ఐదవ మరియు మూడవ అధికార పర్యటన. ఇదివరకు సెప్టెంబర్ 2015 లో న్యూ యార్క్ లో ఐక్య రాజ్య సమితి సాధారణ సభ సైడ్ లైన్స్ లో ప్రధాన మంత్రి మోది ఆయన విస్తృత చర్చలు జరిపారు.

3. ఈ పర్యటన లో, భారత IT పరిశ్రమ మరియు పాలెస్టీన్ లో భారత్ నిర్మిస్తున్న పాలెస్టీన్-భారత్ టెక్నో పార్క్ ల మధ్య సహకారం కుదర్చడానికి అధ్యక్షుడు అబ్బాస్ నోయిడా లోని C-DAC ను మే 15 న సందర్శిస్తారు. ఆయన ఇంకా ఢిల్లీ లోని భారత ఇస్లామిక్ సాంస్కృతిక కేంద్రాన్ని కూడా సందర్శిస్తారు.

4. మే 16 న, అధ్యక్షుడు అబ్బాస్ కు రాష్ట్రపతి భవన్ లో సెరిమోనియల్ గార్డ్ ఆఫ్ అనర్ ఇవ్వబడుతుంది, ఆ తరువాత ఆయన రాజ్ ఘాట్ లోని మహాత్మా గాంధీ సమాధి వద్ద పుష్పగుచ్చాలు వుంచుతారు. HE మహ్మద్ అబ్బాస్ గౌరవార్ధం రాష్ట్రపతిజీ విందు ఇస్తారు. అదే రోజు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోది తో డెలిగేషన్-స్థాయి చర్చలు జరుగుతాయి. ఢిల్లీలో అధ్యక్షుడు అబ్బాస్ వుండగా, ఉప రాష్ట్రపతి శ్రీ ఎం. హమీద్ అన్సారీ మరియు విదేశీ వ్యవహారాల మంత్రి, శ్రీమతి సుష్మా స్వరాజ్ వారిని మర్యాదపూర్వకంగా కలుస్తారు.

5. భారత్ మరియు పాలెస్టిన్ ల మధ్య చారిత్రాత్మకంగా దగ్గరి మరియు స్నేహపూర్వక బంధాలు కలిగివున్నాయి. పాలేస్టీనియన్ పోరాటానికి రాజనైతిక మద్దతే కాకుండా, సాంకేతిక మరియు ఆర్ధిక సహాయం ద్వారా పాలెస్టిన్ లోని అభివృద్ధి ప్రాజెక్టులకు భారత్ తన మద్దతు కొనసాగిస్తున్నది. ద్వైపాక్షిక బంధాలలోని అన్నీ అంశాలను, మిడిల్ ఈస్ట్ శాంతి ప్రక్రియ, ప్రాంతీయ మరియు అంతర్జాతీయ అంశాలను సమీక్షించటానికి ఈ పర్యటన అవకాశం కల్పించనున్నది. ఈ పర్యటన లో అనేక రంగాలలో సహకారం పై MOUలు సంతకాలు కానున్నాయి.

న్యూ ఢిల్లీ
13 మే 2017